Title Code:APTEL16425

A1TV NEWS

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 79 శుక్రవారం సెప్టెంబర్ 22- 2023 పేజీలు 4. వేల :4 /

# కావేరీ నదీ జలాల వివాదంలో జోక్యం చేసుకోబోమన్న సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : కావేరీ నదీ జలాల వివాదంలో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు గురువారం తిరస్కరించింది. ఇరు రాష్ట్రాల మధ్య నదీజలాల పంపిణీని కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ (సిడబ్ల్యుఆర్‌సి), కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ (సిడబ్ల్యుఎంఎ) ఇకపై కూడా చేపట్టాలని జస్టిస్ బి.ఆర్.గవై నేతృత్వంలోని జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ పి.కె.మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది.

సిడబ్ల్యుఆర్‌సి, సిడబ్ల్యుఎంఎలు రెండూ ప్రతి 15 రోజులకు క్రమం తప్పకుండా నీటి అవరసరాలను తీరుస్తూ, పర్యవేక్షిస్తున్నాయని తెలిపింది. కర్ణాటక తమిళనాడుకు ప్రతిరోజూ 5,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలన్న వాదన అసంబద్ధం, అనవసరమైనది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ రెండు కమిటీలు అన్ని అంశాలను ముఖ్యంగా కరువు పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్నాయని ధర్మాసనం సంతృప్తి వ్యక్తం చేసింది.కర్ణాటక నుండి రాష్ట్రానికి 7,200 క్యూసెక్కుల నీరు అవసరమని సిడబ్ల్యుఆర్‌సి మొదట నిర్ణయించిందని, కానీ అకస్మాత్తుగా, నీటి మొత్తాన్ని రోజుకు 5,000 క్యూసెక్కులకు తగ్గించిందని తమిళనాడు తరపున న్యాయవాదులు ముకుల్ రోహిత్గీ, జి. ఉమాపతిలు వాదనలు వినిపించారు. బిలిగుందులు ప్రాజెక్టు వద్ద 5,000 క్యూసెక్కుల నీటి విడుదలకు సిడబ్ల్యుఆర్‌సి ఆదేశాలను సిడబ్ల్యుఎంఎ ధృవీకరించిందని అన్నారు. సిడబ్ల్యుఆర్‌సి నిర్ణయాన్ని సిడబ్ల్యుఎంఎ యాంత్రికంగా ఆమోదించిందని, కానీ రాష్ట్రంలో పంటల సాగుకు అవసరమైన నీటిని విడుదల చేయాల్సి వుందని రోహిత్గీ పేర్కొన్నారు3అయితే ప్రతిరోజూ 5,000 క్యూసెక్కుల నీటి విడుదల రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని కర్ణాటక తరుపు న్యాయవాది శ్యామ్ దివాన్ పేర్కొన్నారు. కర్ణాటకలో ముఖ్యంగా బెంగళూరు వంటి పట్టణ ప్రాంతాలు తాగునీటి కొరతను ఎదుర్కోనున్నాయని, కానీ తమిళనాడుకు కేవలం పంటల సాగుకు మాత్రమే నీరు అవసరమని వాదించారు. గత 15 రోజుల్లో కర్ణాటకలో నీటి కష్టాలు పెరిగిపోయాయని అన్నారు. ఇటువంటి సమయంలో మరో 3,000క్యూసెక్కుల నీటిని అధికంగా ఇవ్వాలని అధికారులు ఆదేశించకూడదని అన్నారు.





## అసెంబ్లీలో జరిగిన ఘటన ఎంతో బాధాకరం.

- ఎమ్మెల్యే బాలకృష్ణ.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 21: నియంతృత్వ ధోరణిలో శాసనసభ జరగడం చాలా బాధ కలిగించే విషయం.రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతుంది.ఆధారాలు లేకుండా స్కిల్ డేవేలప్మెంట్ కేసు పెట్టారు.ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసి కక్ష పూరితంగా సీఎంవ్యవహరిస్తున్నారు.చంద్రబాబుకు వస్తున్న స్పందన, యువ గళంకు వస్తున్న ఆదరణ చూసి కేసు పెట్టారు.ఎక్కడా అభివృద్ధి లేదు..యువతకు ఉపాధి లేదు.ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదు.చంద్రబాబు ను జైల్లోకి పెట్టడమే లక్ష్యంగా సీఎంపనిచేస్తున్నారు.రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. అంతా సక్రమంగా జరిగిందని గతంలో కోర్టు కూడా చెప్పింది.

రాజకీయ కక్ష సాధింపు లో మైండ్ గేమ్ ఆడుతున్నారు.ఇలాంటి సంక్షోభాలు గతంలో చాలా చూసాం.చంద్రబాబు చాలా ధైర్యంగా ఉన్నారు...వ్యవస్థలపై విప్లవం రావాలి.రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు.అమరావతి ఉద్యమంలో జూనియర్ ఆర్టిస్టులు వస్తే...విశాఖ పెట్టుబడుల సదస్సుకు వచ్చిన వారు ఎవరు?స్కిల్ డేవేలప్మెంట్ కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదు.రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేదు.పార్టీ కార్యకర్తలే కాదు... జనం కూడా రోడ్లపైకి వచ్చే పరిస్థితి వచ్చింది.అంబటి రాంబాబు మీసం మెలిసి తొడ గొట్టాడు.నేను కూడా తేల్చుకుందాం రా అన్నాను.నా తల్లి లాంటి వృత్తిని అవమానించాడు.కేసులకు భయపడేది లేదు.నేను ముందుకొస్తానని వాళ్ళు ఊహించలేదు.

## గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా అమెరికా అధ్యక్షుడు..

# బైడెన్‌ను ఆహ్వానించిన ప్రధాని మోదీ

- జీ20 సమావేశాల్లోనే బైడెన్‌ను ఆహ్వానించిన మోదీ - చీఫ్ గెస్ట్‌గా వచ్చేందుకు బైడెన్ సుముఖత
- తొలుత క్వాడ్ నేతలందరినీ ఆహ్వానించాలని భావించిన భారత్
- కొందరు దేశాధినేతలు అందుబాటులో ఉండకపోవడంతో తుది నిర్ణయం



భారత గతణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఈసారి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హాజరు కాబోతున్నారు. ఈ మేరకు భారత్‌లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టీ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 26న భారత్ నిర్వహించుకునే రిపబ్లిక్ డే వేడుకలకు జో బైడెన్‌ను భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్వానించినట్టు ఆయన పేర్కొన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన జీ20 సమావేశాల్లో భాగంగా జరిగిన ద్వైపాక్షి చర్చల సందర్భంగా ఈ ఆహ్వానం అందించినట్టు తెలిపారు.

నిజానికి భారత రిపబ్లిక్ వేడుకలకు 'క్వాడ్' నేతలందరినీ ఆహ్వానించాలని భారత్ భావించినట్టు తొలుత వార్తలు వచ్చాయి. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బానీస్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా వంటివారు ఈ జాబితాలో ఉన్నారు. అయితే, ప్రపంచ నేతల అందుబాటును బట్టి తుది నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. భారత రిపబ్లిక్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు బైడెన్ అంగీకరించినట్టు కూడా తెలుస్తోంది. భారత్ గణతంత్ర వేడుకలు జరుపుకునే జనవరి 26నే ఆస్ట్రేలియా జాతీయ దినోత్సవం జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో అదే రోజు జరిగే క్వాడ్ నేతల సమావేశానికి కూడా ప్రధాని అల్బానీస్ హాజరు కావడం లేదని సమాచారం




## గర్వంగా చెబుతా.. ప్రపంచ వ్యాక్సిన్ రాజధాని హైదరాబాద్ - కేటీఆర్?

హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలో భారత్ సీరం అండ్ వాక్సిన్స్ సంస్థ కేంద్రం ఏర్పాటు

భూమి పూజ చేసిన మంత్రి కేటీఆర్

రూ. 200 కోట్ల పెట్టుబడి పెట్టిన బీవీఎస్ సంస్థ

## బాలకృష్ణకు ఎక్స్ వేదికగా అంబటి రాంబాబు కౌంటర్



## దసరా ముంగిట ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త



అక్టోబరు 23న దసరా

హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున ప్రయాణాలు

రానుపోను టికెట్లు బుక్ చేసుకుంటే తిరుగు ప్రయాణంపై 10 శాతం రాయితీ

రిజర్వేషన్ సౌకర్యమున్న అన్ని సర్వీసుల్లో రాయితీ వర్తింపు

# బైర్లూటి గూడెంలో ఎస్టీ బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలి.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు సెప్టెంబర్ 21: ఆత్మకూరు మండలం బైర్లూటి గూడెంలో గిరిజన విద్యార్థులకు వసతి గృహం ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్-ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి యస్.నాగార్జున డిమాండ్ చేశారు.ఈ రోజు స్థానిక ఆత్మకూరు పట్టణంలో ఐసా నాయకులు ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 వరకు బైర్లూటి గూడెంలో గిరిజన హాస్టల్ ఉండేదని అక్కడ దాదాపు 120-150 మంది గిరిజన విద్యార్థులు హాస్టల్లో ఉండి చదువు కొనసాగించేవారని కానీ అక్కడ బాలుర హాస్టల్ ఎత్తివేసి బాలికల గురుకుల గిరిజన ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేశారని దీని వల్ల పెచ్చెరువు చెంచుగూడెం,రుద్రకోడూరు,అమలాపురం, ఇంద్రేశ్వరం,నాగులూటి చెంచుగూడెం లాంటి దూర ప్రాంతాల నుంచి అడవి మార్గం ద్వారా రాలేక గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా పాఠశాలలకు వచ్చిపోయే మార్గ మధ్యలో విషపురుగులు,క్రూరమృగాలు విద్యార్థులపై దాడి చేసే అవకాశం ఉందని అదేవిధంగా హాస్టల్



సౌకర్యం లేక చాలా మంది గిరిజన విద్యార్థులు అడవి బాట పడుతూ చదువుకు దూరం అవుతున్నారని ప్రస్తుతం బైర్లూటిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 53 మంది విద్యార్థులు చదువు కొనసాగిస్తున్నరని భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉందని అదే ఇక్కడ వసతి గృహం ఏర్పాటు చేస్తే 100-150 మంది గిరిజన విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని కావున అధికారులు స్పందించి బైర్లూటి గూడెంలో బాలుర ఎస్టీ వసతి గృహం ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులు చదువుకుందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐసా ఆత్మకూరు మండల నాయకులు రాజేష్, మల్లీ,పవన్,అజేయ్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## సాక్షి గణపతి టోల్ గెట్ వద్ద అక్రమ వసూళ్లు ఆపకపోతే అటవీశాఖ కార్యాలయం ముట్టడిస్తాం.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం సెప్టెంబర్ 21:
అధికారులను హెచ్చరించిన నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రం సమీపంలో ఉన్న సాక్షి గణపతి ఆలయం పక్కనే ఒక చిన్న టోల్ గెట్ పెట్టి ప్రజల నుండి, లోకల్ ఆటో కార్మికుల నుండి అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని, ఈ విషయాన్ని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.సాక్షి గణపతి దగ్గర తక్షణమే అక్రమ వసూళ్లు ఆపాలని, లోకల్ ఆటో కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సాక్షి గణపతి టోల్ గెట్ వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం సున్నిపెంట అటవీశాఖ అధికారి కార్యాలయంలో డిప్యూటీ రేంజ్ అధికారి బాషా కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఏఐవైఎఫ్ సున్నిపెంట మండల అధ్యక్షులు మల్లి, ఏఐవైఎఫ్ నాయకులు మల్లేష్, మహేష్, వలరాజు, ఆటో కార్మికులు అంజి, శ్రీనివాసులు, మదన్, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.స్పందించిన అటవీ శాఖ అధికారి నరసింహులు లోకల్ ఆటో కార్మికులకు మినహాయింపు ఇచ్చి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసుకుంటామని హామీ ఇచ్చి, ఈ విషయాన్ని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## ఐదవ వార్డు సిసి రోడ్డు

# నిధులు ఎక్కడ......?

**-స్పందనలో కలెక్టర్ కు బాధితులు ఫిర్యాదు.**

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు సెప్టెంబర్ 21: మండల కేంద్రమైన బండి ఆత్మకూరు గ్రామంలో ఐదవ వార్డులో దాదాపు 60 మీటర్ల పొడవునా సీసీ రోడ్డుకు పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు కలిపి 80062 అనే వర్క్ ఐడి పై 8 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. కానీ నేటి వరకు ఆ నిధులతో ఐదవ వార్డ్ లో పంచాయతీరాజ్ శాఖ సిసి రోడ్డు పనులు చేసిన దాఖలాలు కనుచూపుమేలలో కూడా కనిపించడం లేదు. అంతేకాకుండా అవార్డులో సిసి రోడ్డు వేస్తున్నామని పంచాయతీ రాజు శాఖ అధికారులు ఉన్న బండ పరుగును తొలగించి గాలికి వదిలేశారు. 2020 నుండి కాలనీవాసులు స్పందనలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా రోడ్డు వేస్తున్నట్లు నివేదికలు పంపుతున్నారే కానీ రోడ్ వేసిన దాఖలాలు లేవని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో కాలనీకి చెందిన శివారెడ్డి అనే బాధితుడు కలెక్టర్ మనజీర్ జీలానికి ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే సిసి రోడ్డు పనులు ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. మరి పంచాయతీరాజ్ శాఖ అధికారులు రోడ్డు వేస్తారో లేదో వేచి చూద్దాం. ఈ విషయంపై కాలనీవాసులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించకపోతే



విజయవాడ పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు కాలనీవాసులు తెలిపారు.

## మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆమరణ నిరాహార దీక్ష.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 21:
టిడిపి మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు బెయిల్ వచ్చేంతవరకు నంద్యాలలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతానన్న మాజీ మంత్రి భూమ అఖిలప్రియ.
చావడానికి అయినా సిద్ధం చంద్రబాబు నాయుడు గారికి బేయిల్ వచ్చేంతవరకు ఆమరణ నిరాహార దీక్ష చేపడతా మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ.దీక్షకు పర్మిషన్ ఇవ్వకపోతే నంద్యాల జిల్లా ఎస్పీ మరియు డి.ఎస్.పి ఆఫీస్ లోనే ఆమరణ నిరాహార దీక్ష చేపడతా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.దీక్షకు కూర్చోడానికి పర్మిషన్ ఇవ్వలేదంటే నంద్యాల ఎమ్మెల్యే భయపడుతున్నట్టే కదా అన్న మాజీమంత్రి భూమా అఖిలప్రియ.చంద్రబాబు నాయుడు అరెస్ట్ దీక్షలు నంద్యాలకు సంబంధించిన విషయం కాదు ఆళ్లగడ్డ నుంచి అమరావతి వరకు మన రాష్ట్రానికి సంబంధించిన విషయం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దినోత్సవం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 21:
సెప్టెంబర్ 21వ తేదీ ప్రపంచ శాంతి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రావు కళాశాలలో లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు పివి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు ముఖ్యవక్తులుగా పాల్గొని ప్రసంగించారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 2001 ఒకటవ సంవత్సరం నుండి ప్రతి ఏటా ఐక్యరాజ్యసమితి పిలుపుమేరకు సెప్టెంబర్ 21వ తేదీన ప్రపంచ శాంతి దినోత్సవం నిర్వహిస్తున్నారు అని తెలిపారు.

"వివక్ష ఆపండి- శాంతి స్థాపన చేయండి"( స్టాప్ రేసిజం -బిల్డ్ పీస్) ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరం ప్రపంచ శాంతి దినోత్సవ నినాదంగా ప్రకటించిందని అన్నారు. అనాదికాలం నుండి ఆధునిక కాలం వరకు జాతుల మధ్య ,దేశాల మధ్య యుద్ధాల వల్ల రక్తపాతం జరిగి లక్షలాదిమంది ప్రాణాలు కోల్పోవడం కుటుంబాలు అనాథలుగా నిలవడం చూస్తున్నామని, ఈ యుద్ధాలు అంతరించి దేశాలు, సమాజాలు,ప్రజలు ప్రపంచంలో శాంతి స్థాపన కోసం పని చేయవలసిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి పిలుపు ఇచ్చిందని తెలిపారు. ప్రజలు స్నేహ సృహుద్భావ వాతావరణంలో జీవించాల్సిన అవసరం ఉందని అన్నారు.

డాక్టర్.సహదేవుడు మాట్లాడుతూ ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం పాత్ర అద్వితీయమని ,బుద్ధుని నుండి గాంధీ, మదర్ తెరిసా వరకు ప్రపంచంలో శాంతి స్థాపన కోసం విశేష కృషి జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా "ప్రపంచ శాంతి స్థాపనలో



భారతదేశం పాత్ర" అన్న అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన ఇమ్రాన్, అఖిల్, రేహాన్ లకు నంద్యాల లయన్స్ క్లబ్ బహుమతులు అందజేసింది.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు,విద్యార్థులు ప్రపంచ శాంతి ప్రతిజ్ఞ చేశారు.

కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,కార్యదర్శి సోమేశుల నాగరాజు,కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య ,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

## తెలుగు వార్త ఎడిటర్ ఎస్.కె జలీల్ కి ఘన సన్మానం.



ఆంధ్ర ప్రగతి అమరావతి, సెప్టెంబర్ 21:
తెలుగు వార్త దినపత్రిక ఆంధ్రప్రదేశ్ శాఖ బ్యూరో చీఫ్ మల్లాది ప్రసాదరావు ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లా డెస్క్,జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, నియోజవర్గ ఇంచార్జ్,మండల పాత్రికేయుల సమావేశం గురువారం విజయవాడలోని హోటల్ ఐలాపురం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు వార్త దినపత్రిక చీఫ్ ఎడిటర్ ఎస్.కె జలీల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనాత్మక విలువడుతున్న తెలుగు వార్త దినపత్రికలో పనిచేస్తున్న పాత్రికేయులు అందరు ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిలా నిలవాలని అన్నారు. తెలుగు వార్త దినపత్రికలో పనిచేస్తున్న విలేకరులందరూ జర్నలిజానికి మంచి గుర్తింపు తెచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు. అనంతరం ఎడిటర్ ఎస్.కె.జలీల్ ని సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు వార్త సిబ్బంది నందిగామ డివిజన్ స్టాఫ్ రిపోర్టర్ వీరేంద్ర,ఎన్టీఆర్ జిల్లా ఇంఛార్జి కోటేశ్వరరావు,ఏలూరు జిల్లా ఇంచార్జి శ్రీనివాస్,కృష్ణ పకె.ప్రసాద్ ,రాజు, తిరువూరు నియోజకవర్గ రిపోర్టర్ రాంబాబు, గన్నవరం రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు మహానందిలో ఎలుగుబంటు ప్రత్యక్షం.

ఆంధ్ర: ప్రగతి మహానంది సెప్టెంబర్ 21:. ప్రతిరోజు మహానంది క్షేత్రంలో ఎలుగుబంటు ప్రత్యక్షం అవుతుంది. దీంతో స్థానికులు మరియు భక్తులు భయాందోళనలకు గురవుతున్నారు. బుధవారం రాత్రి కూడా ఎలుగుబంటి భవాని హోటల్ ముందున్న పాత వివేకానంద పాఠశాల పరిసర ప్రాంతాల్లో ప్రత్యక్షం కావడంతో స్థానికులు ఆసక్తిగా దాన్ని కెమెరాల్లో బంధించుకున్నారు. అది కనిపించడంతో ఈలలు కేకలు వేయడంతో మరలా అటవీ ప్రాంతంలోనికి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం ఇలాగే అటవీ ప్రాంతం నుండి క్షేత్రంలోని జనారాణ్య ప్రాంతంలోనికి వస్తుండడంతో స్థానికులు మరియు దేవస్థానం అధికారులు అటవీ శాఖకు సమాచారాన్ని చేరవేయడంతో దాన్ని బంధించి అడవి ప్రాంతంలో వదిలారు. మరలా మూడు నాలుగు రోజుల నుంచి క్షేత్రంలో నీ సమీప ప్రాంతాల్లో సంచరించు చుండడంతో స్థానికులతో పాటు భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానం వారు మైకుల ద్వారా భక్తులను స్థానికులను తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అటవీశాఖ సిబ్బంది కూడా దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి గురువారం తీసుకొని పోయినట్లు సమాచారం. బుధవారం రాత్రి కూడా మహానందిలోని అటవీశాఖ సిబ్బంది మరియు అధికారులు దీనిపై నిఘా ఉంచినట్లు తెలుస్తుంది. అటవీ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాలు ఎలా ఉంటాయి అనేది తెలియ రావడం లేదు. ఎలుగుబంటి నుంచి ఎలాంటి హాని జరగక ముందే అటవీ శాఖ అధికారులు స్పందించి దానిని బంధించి సుదూర ప్రాంతాల్లోని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టాలని భక్తులు మరియు స్థానికులు కోరుతున్నారు.



# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ 9 వ రోజుకు చేరుకున్న నిరాహార దీక్షలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 21:
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ నంద్యాల నియోజకవర్గంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు 9 వ రోజు బోయ,వాల్మీకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.
నంద్యాల నిరాహార దీక్షలకు అపూర్వ స్పందన లభిస్తుంది. మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రిలే నిరాహార దీక్షకు నంద్యాల మండలం లోని చుట్టుపక్కల గ్రామాల బోయ వాల్మీకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా భూమా బ్రహ్మానంద రెడ్డి, ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ అక్రమంగా నారా చంద్రబాబు నాయుడు అంతకంత శిక్ష అనుభవించక తప్పదని వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఇప్పటికే అధిక సంఖ్యలో వ్యతిరేకంగా ఉన్నారని వారు పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో వైసీపీ కి పుట్టగతులు ఉండవు అన్నారు,ఈ చీకటి రాజ్యంలో పోరాటమే శరణ్యమని వారు పిలుపునిచ్చారు.చంద్రబాబును విడుదల అయ్యేంతవరకు ఈ పోరాటం నిర్వహిస్తామన్నారు.దీక్ష శిబిరం వద్ద వాల్మీకి సంఘం వారికి లాయర్ రామచందర్ రావు సంగిభావం తెలిపారు.కార్యక్రమంలో బి సి సంఘం నాయకులు రాష్ట్ర బి సి సెల్ అధికార ప్రతినిధి గోవిందు నాయుడు,నంద్యాల జిల్లా వాల్మీకి సాధికార కన్వీనర్ రామకృష్ణ,నంద్యాల నియోజకవర్గం వాల్మీకి సాధికార అధ్యక్షుడు సంజీవ కుమార్,మండల టీడీపీ కార్యదర్శి లక్ష్మయ్య,నంద్యాల నియోజవర్గం టీడీపీ బిసిసెల్ ప్రధాన కార్యదర్శి కాశన్న,నంద్యాల జిల్లా టీడీపీ కార్యదర్శి ధనుంజేయా,చాబోలు వెంకట నాయుడు,మండల వాల్మీకి సాధికార అధ్యక్షుడు రామచంద్రుడు,ఆదినారాయణ,మధు,యళ్ల సుబ్బయ్య,బొగ్గు లైన్ సుధాకర్,నాగేంద్ర,దేవనగర్ వెంకటేశ్వర్లు,అంజి,నాగేంద్ర,పరమేష్,మద్దిలేటి,ఎర్రమల్ల,శ్రీను, మధు,పులిమద్దివెంకటేశ్వర్లు,మసీదుపురం మహేష్.
సాయంత్రం దీక్షలో కూర్చున్న వారికి నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

## బేతెంచెర్లలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం.

**-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 21:
వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 22వ తేదీ బేతెంచెర్లలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండ్ సమీపంలోని శేషారెడ్డి స్కూల్ లో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ కోసం ప్రతిపాదనలు.

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 21:
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు పునశ్చరణ కార్యక్రమం, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా 1604 పోలింగ్ స్టేషన్లు వున్నాయని... వీటిలో 69 పోలింగ్ స్టేషన్లు మార్పు, 23 లొకేషన్ లలో మార్పుతో పాటు 15 కొత్త పోలింగ్ స్టేషన్లకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ల మార్పుకు సంబంధించి అభ్యంతరాలు సూచనలు, పోలింగ్ స్టేషన్‌ల స్థితి గతులు, సౌకర్యాలు, మార్పులు, చేర్పులపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అంశాలపై ఈఆర్వోలు పరిశీలించి నివేదికలు ఇవ్వాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఒకే కుటుంబంలోని సభ్యులం దరూ ఒకే పోలింగ్ బూతులో ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయండి.

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 21:
ప్రభుత్వం నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో అధికారులు ప్రత్యేకంగా కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి ఏపీ సెక్రటేరియట్ నుండి వర్చువల్ విధానంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, జగనన్న ఆరోగ్య సురక్ష, గ్రామవార్డు సచివాలయాల సేవలు, ఐసిడిఎస్ పథకాలు, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.
కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, ఇతర జిల్లాధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు పరచేందుకు అధికారులందరూ అందరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ లిఅధికారులతో మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు సంబంధిత కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్తహీనత బాధితులను గుర్తించి వారిలో హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బడి బయట ఉన్న పిల్లల్లో కూడా అనీమియా సమస్యల అధికంగా ఉన్నట్లు సర్వేలో తేలిందని వెంటనే నివారణ చర్యలు



చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మలేరియా కేసులు అధికమవుతున్న నేపథ్యంలో వైద్య పరీక్షలు నిర్వహించాలని డాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. అసంక్రమిత వ్యాధుల సర్వేలో భాగంగా బిపి, షుగర్ అనీమియా వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్య చికిత్సలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రత్యేక ఫోకస్ పెట్టి గిరిజన తండాలలో ప్రతి ఒక్కరికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు



## 9/77 అసైన్మెంట్ భూముల సవరణ చట్టాన్ని రద్దు చేయాలి.

**- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న డిమాండ్.**

గురువారం నాడు 9/77 అసైన్ చట్ట సవర్ణకు వ్యతిరేకంగా ఎమ్మార్వో కార్యాలయం తాసిల్దార్ శివప్రసాద్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ మధుసూదన్ డివైఎఫ్ఐ నాయకులు ఆర్ మహేష్ లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 9/77 అసైన్మెంట్ చట్ట సవరణ చేసి అసైన్ చేసి 20 సంవత్సరాలు పూర్తయిన రైతులకు అమ్మకం కొనుగోలు లావాదేవీలు జరిగే విధంగా పేదలకు అక్కుపత్రాలు కలిపిస్తున్నామని ప్రభుత్వం చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని దీనివల్ల పేదల కంటే భూస్వాములు పెట్టుబడిదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు లాభపడే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీఎల్ఏ గైడ్లైన్స్ ప్రకారం సచివాలయాలలో లబ్ధిదారుల లిస్టు ప్రదర్శించి రైతులు ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలని అనంతరం తాసిల్దార్ ఆర్డీవో జాయింట్ కలెక్టర్ కలెక్టర్లకు తమ అభిప్రాయాలను తెలియజేయొచ్చని చెప్పారని కానీ కింది స్థాయిలో అలాంటి చర్యలు ఏమి జరగడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం ఆలోచన చేసి లబ్ధిదారుల లిస్టును సచివాలయాల్లో ప్రదర్శించి వారి అభిప్రాయాలు తీసుకుని అర్హత లేనివారు ఆ భూములను కొన్నట్లయితే వాటిని తక్షణమే రద్దుచేసి మొదటి లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వ్యవసాయ కార్మికులను రైతులను వివిధ రకాల వర్గాల పేదలను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం మద్యం దుకాణాలు మూసివేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 21:
ఈనెల 22వ తేదీ శుక్రవారం నంద్యాల పట్టణంలో వినాయక నిమజ్జోత్సవాన్ని పురస్కరించుకొని శాంతి భద్రతల దృష్ట్యా మద్యం దుకాణాలను మూసివేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. %ాూ%. ఎక్సైజ్ చట్టం, 1968లోని సెక్షన్ 2001 ప్రకారం పట్టణంలో ఉన్న అన్ని మద్యం రిటైల్ అవుట్‌లెట్‌లు /28 బార్‌లు, ఇతర బెల్ట్ షాపులు, కల్లు దుకాణాలు మూసివేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ప్రజా శాంతి మరియు ప్రశాంతత పరిరక్షణ కోసం "గణేష్ విగ్రహాల నిమజ్జనాలు మరియు ఊరేగింపుల" దృష్ట్యా నంద్యాల పట్టణంలో ఈ నెల 22 వ తేదీ ఒకరోజు మద్యం దుకాణాలన్నీ మూసివేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలు పేర్కొన్నారు.

# ప్రభుత్వ జీవోలను అమలు చేయని హెల్త్ యూనివర్సిటీ అధికారులను తక్షణమే అరెస్ట్ చేయాలి.

**-జీవో నం 550 , జీవో నం 111 , జీవో నం 151 లను సక్రమంగా అమలు చేయాలి. -అన్యాయం జరిగిన రిజర్వేషన్ విద్యార్థులకు వెంటేనే న్యాయం చేకుర్చాలి.**
**- ఎంబీబీఎస్ రెండవ రౌండ్ అడ్మిషన్లను వెంటెనే రద్దు చేయాలి. -నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షుడు జే లక్ష్మీ నరసింహ యాదవ్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 21:
రాష్ట్ర పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు డి అర్ ఒ కి ఎంబీబీఎస్ రిజర్వేషన్ విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలపై వినతిపత్రాన్ని అందజేసిన నంద్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్ అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రెండో కౌన్సిలింగ్ ఎంబీబీఎస్ అడ్మిషన్ తక్షణమే రద్దుచేసి నష్టపోయిన రిజర్వేషన్ అభ్యర్థులకు న్యాయం చేయాలని.
54000 ర్యాంక్ వచ్చిన అభ్యర్థులకు రిజర్వేషన్ కేటగిరిలో, 60000 ర్యాంక్ వచ్చిన అభ్యర్థులకు ఓపెన్ కేటగిరిలో సీట్లు కేటాయించిన వైయస్సార్ యుహెచ్ఎస్.
ఓపెన్ కాంపిటీషన్ లో ఎంబీబీఎస్ సీటు పొందుటకు అర్హత కలిగిన బీసీ . ఎస్సీ ఎస్టీ మైనార్టీ అభ్యర్థులకు ఓపెన్ కాంపిటీషన్ లో కేటాయించ కుండా రిజర్వేషన్ కేటగిరిలో కేటాయించడం వలన రిజర్వేషన్ కేటగిరిలో సీట్లు పొందవలసిన అనేక మంది బీసీ . ఎస్సీ ఎస్టీ మైనార్టీ అభ్యర్థులు దాదాపు 80 ఎంబిబిఎస్ సీట్లు కోల్పోయారు.సుప్రీం కోర్టు నిబంధనల మేరకు మొట్టమొదట ఓపెన్ కేటగిరి సీట్లను కేవలం ప్రతిభ ఆధారంగా భర్తీ చేయాలి.
అటువంటప్పుడు 54 వేల ర్యాంక్ పొందిన బీసీ అభ్యర్థికి రిజర్వేషన్ కేటగిరి లో సీటు కేటాయించి 62 వేల ర్యాంక్ పొందిన అభ్యర్థికి ఓపెన్ కేటగిరి లో ఏ విధంగా కేటాయిస్తారు?. 2020 లో గౌరవ ఆంధ్రప్రదేశ్ హై కోర్టు సూచన మేరకు మన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హై లెవెల్ కమిటీ ఇచ్చిన నివేదికను అనుసరించి జీ ఓ నెంబర్ 151 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. వన్ టైమ్ ఆల్ ఆప్షన్స్ అనే నిబంధన దీని వలన అమలులోనికి వచ్చింది. ఒక సారి అభ్యర్థులు పెట్టిన ఆప్షన్స్ ను ఎవరూ మార్చడానికి అధికారం లేదు. అయితే యూనివర్సిటీ అధికారులు చట్ట విరుద్ధంగా అభ్యర్థులు పెట్టుకొన్న కొన్ని ఆప్షన్స్ ను తొలగించి తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థికి ఓపెన్ కాంపిటీషన్ లో ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థికి రిజర్వేషన్ లో సీట్లు కేటాయించి బీసీ. ఎస్సీ. ఎస్టీ. మైనారిటీ విద్యార్థులకు ద్రోహం తలపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతాలయ్య, నంద్యాల నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యుడు %డ% పిసిసి మెంబర్ ఫరూక్ , రాష్ట్ర మైనారిటీ సెల్ కన్వీనర్ షంసుల్ హక్ , జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు నాగాలింగం , జిల్లా ప్రధాన కార్యదర్శి చాకలి పుల్లయ్య, సిరివెళ్ళ మండల అధ్యక్షుడు పసుపులేటి లక్ష్మీ నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు స్వర్ణ సప్రవేన , రఫీ , సలాం , ఆడం మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## విభజన హామీలు అమలు మరచిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 21:
విభజన హామీలు అమలు కేంద్రం లోని బిజెపి, రాష్ట్రం లోని వైఎస్ఆర్సీపీ రెండు ప్రభుత్వాలు మరిచాయని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్ ఎం డి.రఫీ తెలిపారు.
ఈ సందర్భంగా ఎస్ ఎం డి.రఫీ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తీవ్ర ద్రోహం చేస్తున్నాయి.రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక హోదా,కడప ఉక్కు పరిశ్రమ,రాయలసీమకు ప్యాకేజీ వంటివి చట్టబద్ధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులను హరిస్తుంది అన్నారు.గడిచిన పార్లమెంటు సమావేశాలలో విభజన హామీలను మరచిపోవాలని కేంద్రం స్పష్టంగా చెబుతుంది.విభజన హామీలు అమలు అయితే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది అన్నారు. అటు రాష్ట్రములోని ముఖ్యమంత్రి తాను ప్రతిపక్షంలో వున్నప్పుడు 25 ఎంపి లు తనకు ఇస్తే కేంద్రం మెడలు వంచి హోదా తెస్తానని ఇప్పుడు అధికారం లోకి వచ్చాక తానే కేంద్రం దగ్గర మెడలు వంచుతున్నాడు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రాన్ని నిలదీయలేని పరిస్థితులలో వుంది అన్నారు.పార్లమెంటు సమావేశాలలో బీజేపీకి బహిరంగంగా మద్దతు తెలుపుతూ రాష్ట్ర హక్కులను కేంద్రం వద్ద తాకట్టు పెడుతుంది అన్నారు.కడప ఉక్కు పరిశ్రమ వస్తె రాయలసీమ లో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చే అవకాశం వుంది అన్నారు.ఇప్పటికి అయిన ప్రస్తుతం జరిగే పార్లమెంటు సమావేశాలలో రాష్ట్ర హక్కులు కోసం గళం విప్పాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.లేకుంటే చరిత్ర హీనులుగా ప్రజల వద్ద మిగులుతారు అన్నారు

## చంద్రబాబును అరెస్టు చేసిన చోటే దీక్ష చేసి తీరుతాం

### .- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 21:
మాజీ సీఎం చంద్రబాబు అరెస్టుపై ఆంధ్రప్రదేశ్లో రాజకీయాలు వాడి వేడిగా కొనసాగుతున్నాయి. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేసి జైలుకు పంపిన విషయం తెలిసిందే, చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత నుండి ఏపీలో టిడిపి నేతలు ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. చంద్రబాబు అరెస్ట్ కక్ష సాధింపు చర్యలో భాగమని మండిపడుతున్నారు.
ఏపీ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో చంద్రబాబు పై పెట్టిన కేసును ప్రభుత్వం విత్ డ్రా చేసుకోవాలని, చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలని, దీనిపై సభా వేదికగా చర్చించాలని టిడిపి సభలో ఇష్యూ ని లేవనెత్తింది. చంద్రబాబు అరెస్ట్ అక్రమమని ఆందోళన చేపట్టింది. దీంతో సభలో గందరగోళం చోటు చేసుకోగా, టిడిపి ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు.
ఇక నేడు అసెంబ్లీలో జరిగిన వ్యవహారం పై మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తనదైన శైలిలో స్పందించారు. రాష్ట్ర మాజీ సీఎం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేస్తే అసెంబ్లీలో చర్చ జరగకూడదని వైసిపి చూస్తుందని భూమా అఖిలప్రియ ఆరోపించారు. రాష్ట్రంలో హిట్లర్ పాలన కొనసాగుతుందని భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.
నంద్యాలలో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని పేర్కొన్న భూమా అఖిలప్రియ వాస్తవాలు తెలుసుకోకుండానే చంద్రబాబు ని అరెస్ట్ చేశారు అంటూ మండిపడ్డారు. కర్నూలు జ్యుడీషియల్ క్యాపిటల్ అన్నారు కదా ఏమైంది అంటూ వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టిడిపి నేతలపై కేసులు పెట్టడానికే ప్రభుత్వం పని చేస్తుందా అంటూ నిలదీసిన భూమా అఖిలప్రియ మంత్రులు చంద్రబాబును తిట్టడమే పనిగా పెట్టుకున్నారు అంటూ ఎద్దేవా చేశారు.
కొందరు పోలీసులు చంద్రబాబుని అరెస్టు చేయడంలో అత్యుత్సాహం చూపించారని విమర్శించారు. చంద్రబాబు అరెస్ట్ ఆళ్లగడ్డకు, నంద్యాలకు మాత్రమే సంబంధించిన విషయం కాదని, రాష్ట్రానికి సంబంధించిన విషయం అన్నారు భూమా అఖిలప్రియ. నంద్యాలలో చంద్రబాబుని అరెస్టు చేసిన చోటే నిరాహార దీక్ష చేస్తామని ఆమె వెల్లడించారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోతే ఎస్పీ కార్యాలయం వద్ద దీక్ష చేపడతామని భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.

## మోకళ్ళ మీద నిలబడి నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీ టీచర్లు

సదాశివనగర్
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు అంగన్వాడి టీచర్ల ధర్నా గురువారం కు 11వ రోజు చేరుకుంది .అయినా దిగరాన్ని ప్రభుత్వం. దీంతో మీడియాతో అంగన్ వాడి టీచర్లు మీడియాతో మాట్లాడుతూ వాళ్ళ డిమాండ్స్ అయినటువంటి అంగన్వాడి టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, రిటైర్మెంట్ దాన్ ఫీట్స్ కల్పించాలి, కనీస వేతనం 26000 ఇవ్వాలి, ఈఎస్ఐ ఆర్ఎఫ్ఐ సౌకర్యం కల్పించాలి, ప్రమాద బీమా అంగన్వాడి టీచర్ కి పది లక్షలు, ఆయనకు ఐదు లక్షలు కల్పించాలి, అన్ లైన్ విధానాన్ని రద్దు చేయాలి, ప్రతినెల 1వ తేదీ వరకు నెలసరి వేతనం చెల్లించాలి, రిటైర్మెంట్ వయసు తగ్గించి, బెనిఫిట్ ఎక్కువ ఇవ్వాలి, మట్టి ఖర్చులు చెల్లించాలి, గ్రాడ్యుటి చెల్లించాలి, అని అంగన్వాడి టీచర్లు ఆయాలు మీడియా ద్వారా ప్రభుత్వానికి తమ డిమాండ్స్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సునంద, సిద్ధలక్ష్మి ,చిన్నబాయి, లలిత, అంగన్వాడి టీచర్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యలూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 21:
మండలములోని అయ్యలురు గ్రామములో వరి పంట పై గురువారం నాడు పొలం బడి కార్యక్రమము మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బాగంగా గ్రామ సభ నిర్వహించి పొలంబడి ద్వారా రైతులను తమంతట తామే నిర్ణయము తీసుకునే విధముగా చేయడమే కాక రసాయన మందుల, పురుగు మందుల వాడకం తగ్గించడమే ధ్యేయమని తెలియజేయడం జరిగింది.అలాగే వరిలో అకు కత్తరింపు ప్రయోగము చేయడమైనది.ప్రతి రైతు కూడా పర్యావరణ వ్యవస్థ గురించి తెలుసుకొని మేలు చేసే పురుగులను మరియు నష్టం కలిగించే పురుగులను గురించే విధముగా తయారు కావాలి.రైతులు పురుగు మందులు ఎక్కువగా పిచికారి చేయడము వలన నష్టం కలిగించే పురుగులు తో పాటు మేలు చేసే పురుగులు కూడా చనిపోతాయి.కావున రసాయన పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు సుచించడమైనది.అలాగే రైతులు వరిలో ప్రధాన సూక్ష్మ పోషకాలు అయిన జింక్( జింక్ సల్ఫేట్-12% 500 గ్రాములు ఒక ఎకరానికి)మరియు ఐరన్ (ఫెర్రస్ సల్ఫేట్ ఒక కేజి ఒక ఎకరానికి) వాడాలని తెలియజేయడం జరిగినది. అలాగే ప్రతి రైతు కూడా కనీసం తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవడం కోసమైనా ప్రతి ఒక్కరూ పావు ఎకరా నుండి అర ఎకరాలో పురుగు మందులు వాడకుండా పండించు కావాలని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమము నందు ఏ ఈ ఓ ముక్తార్ బాషా, మని మోహన్ రెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు షర్మిల, అనిల్ కుమార్ రెడ్డి మరియు పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## గర్వంగా చెబుతా.. ప్రపంచ వ్యాక్సిన్ రాజధాని హైదరాబాద్: కేటీఆర్?

హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా మారిందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ విషయాన్ని తాను గర్వంగా చెప్పగలనని పేర్కొన్నారు. ముంబై కేంద్రంగా పని చేస్తున్న భారత్ సీరమ్స్ అండ్ వాక్సిన్స్ లిమిటెడ్ సంస్థ హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలో రూ. 200 కోట్ల పెట్టుబడితో తమ బయో-ఫార్మాస్యూటికల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. మంత్రి కేటీఆర్ గురువారం దీనికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచానికి వ్యాక్సిన్ రాజధానిగా మారిన హైదరాబాద్ భారత్ సీరమ్స్కు స్వాగతం పలుకుతుందన్నారు. దేశంలోనే అత్యంత మానవ వనరులు కలిగిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.భారత్ సీరం సంస్థకు అన్నిరకాల సహకారం అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం జీనోమ్ వ్యాలీలో ఫేజ్-3లో ఉన్నామని.. దీన్ని మరో 250 ఎకరాల్లో విస్తరిస్తామని ప్రకటించారు. ప్రపంచానికి వ్యాక్సిన్ రాజధానిగా హైదరాబాద్ మారిందని గర్వంగా చెప్పగలనని పేర్కొన్నారు. ప్రపంచంలో తయారయ్యే వ్యాక్సిన్లలో 33 శాతం హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. హైదరాబాద్లో ఏడాదికి 900 కోట్ల వ్యాక్సిన్లు ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. వచ్చే ఏడాది నుంచి 1400 కోట్ల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతాయని కేటీఆర్ తెలిపారు.

## దసరా ముంగిట ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త

ఈ ఏడాది అక్టోబరు 23న దసరా పండుగ జరుపుకోనున్నారు. విజయదశమిని పురస్కరించుకుని తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున ప్రయాణిస్తుంటారు. ఈ నేపథ్యంలో, ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ (టీఎస్ఆర్టీసీ) శుభవార్త చెప్పింది. ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే వారికి ఏకంగా 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్టు ప్రకటించింది.
అక్టోబరు 15 నుంచి 29వ తేదీల మధ్య రానుపోను ప్రయాణానికి టికెట్లు బుక్ చేసుకుంటే, తిరుగు ప్రయాణంపై 10 రాయితీ వర్తింపజేస్తామని తన ఆఫర్ లో పేర్కొంది. పైన పేర్కొన్న తేదీల్లో ప్రయాణాలకు ఈ నెల 30 లోపు టికెట్లు బుక్ చేసుకున్నవారికే రాయితీ వర్తిస్తుందని టీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది. రిజర్వేషన్ సదుపాయం కలిగిన అన్ని రకాల బస్సుల్లో ఈ రాయితీ అమలు చేస్తామని వివరించింది. దూరప్రాంతాలకు వెళ్లేవారికి ఈ రాయితీ ఉపయుక్తంగా ఉంటుందని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.